శ్రీవాణి ట్రస్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన నిజ నిర్ధారణ కమిటీ

విశాలాంధ్ర - తిరుమల : మీడియా నిజనిర్ధారణ కమిటీ శ్రీవాణి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న నిర్మాణాలను స్వయంగా పరిశీలించింది.టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ పై అపోహలు తలెత్తిన నేపథ్యంలో ఏర్పాటైన మీడియా నిజ నిర్ధారణ కమిటీ గురువారం పలు ప్రాంతాలలో జరుగుతున్న పనులను పరిశీలన జరిపింది. శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగం పై ఆరోపణలు రావడంతో వాస్తవాల పరిశీలనకు సీనియర్ పాత్రికేయులతో నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శ్రీవాణి ట్రస్ట్ మీడియా నిజ నిర్ధారణ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలో కమిటీ ప్రతినిధులు జీ శ్రీధర్, ఎంపీఆర్ రాజు, ఆదిమూలం శేఖర్, సందీప్ రాఘవన్, శ్రీనివాసులు తొలుత పేరూరు సమీపంలోని వకుళామాత ఆలయం వద్ద శ్రీవాణి ట్రస్ట్ నిధులతో నిర్మించిన ప్రహరీగోడ, మంచి నీటి సరఫరా పనులను పరిశీలించింది. తర్వాత చంద్రగిరి మూలస్థాన ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులు, శానంబట్లలో నిర్మించిన శ్రీకృష్ణ భజన మందిరం, తిరుచానూరు పద్మావతి ఆలయం వద్ద చేపట్టిన పుష్కరిణి అధునీకరణ పనులు, తిరుపతి పెద్ద గంగమ్మ, శ్రీతాతయ్య గుంట చిన్న గంగమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించింది. శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణ, నిధుల వినియోగం పై త్వరలోనే సమగ్ర నివేదికను సమర్పించ నున్నట్లు కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి తెలిపారు.

ప్రతి ఇంటా ఆరోగ్యం.. అదే జగనన్న లక్ష్యం

- జగనన్న ఆరోగ్య సంరక్షణలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : ప్రతి ఇంటా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అందరినీ ఆరోగ్య వంతులు చేయడమే జగనన్న లక్ష్యమని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండలం మిట్టకండ్రిగ గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు హాజరయ్యారు. ముందుగా బీపీ పరీక్షలు చేసుకున్న హర్షిత్ రెడ్డి అక్కడ జరిగే రక్త పరీక్షలు, ఉచితంగా అందించే మందులు పరిశీలన చేశారు. చంద్రగిరి నియోజక వర్గ పరిధిలో ఇప్పటికే రక్త, గుండె పరీక్షలు నిర్వహించి అందరికీ రిపోర్టులు కూడా అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించి నందన అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని సంతోషకరమైన జీవితం గడపాలన్నారు. ఆ తర్వాత అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టిక ఆహారంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య అధికారులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు 23 రోజులుగా రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-తిరుపతి: నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తిరుపతి నియోజకవర్గంలో సుగుణమ్మ ఆధ్వర్యంలో 23 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు పోలీస్ వారి పరిమిషను ఉన్న వైసీపీ వారి మాటలకు అడుగులు ఒత్తుతూ ఈరోజు ఉదయం 3 గంటలకి నిరసన శిబిరాన్ని పోలీసులు తొలగించడాన్ని సుగుణమ్మ తీవ్రంగా ఖండించారు నిరపరాధిగా ఉండి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడుపుతున్న నారా చంద్రబాబునాయుడు గారిని అక్రమంగా అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న వైసిపి పార్టీ పతనం ప్రారంభమైందని చంద్రబాబు గారి అరెస్టుకు నిరసనగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిరసనలు తెలియజేస్తుంటే చూసి తట్టుకోలేని జగన్మోహన్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని నిరసన శిబిరాలను తొలగించడం ఎంతవరకు సమంజసమని ఆమె ఈ సందర్భంగా ప్రశ్నించారు మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని తిరుపతిలో విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు 23వ రోజు నిరాహార దీక్ష1 క్లస్టర్ ఇంచార్జ్ ఎం కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో 2వార్డు యూనిట్ ఇన్చార్జి రామ యాదవ్ ఆదక్షలు పెంచులయ. 4వార్డ్ యూనిట్ ఇన్చార్జి నాగరాజు ఆదక్షలు కృష్ణ. 3వార్డు జనరల్ సెక్రెటరీ మురళి,సురేష్ లోకేష్ , సెట్టిపలి మోహన్ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి. కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ. బుల్లెట్ రమణ. టీక విజయ్ కుమార్. పులిగోరు మురళి కృష్ణారెడ్డి. ఊట్ల సురేంద్ర నాయుడు. చిన్న బాబు. మహేష్ యాదవ్. పుష్పావతి. రుద్రకోటి సదాశివం. రజనీకాంత్ నాయుడు. రామ్మూర్తి రాయల్. సుబ్రహ్మణ్యం. హేమ. పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఆటో అనలైజర్ మిషన్ కెమికల్స్ కారకాల కోసం ఏడు లక్షలు హీరో కంపెనీ చేయూత

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో రక్త పరిశోధన ఆటో అనలైజర్ మిషన్ కెమికల్స్ కారకాల కోసం హీరో మోటారు కంపెనీ ఆర్థిక చేయూత అందించింది.గురువారం ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలలో జరిగిన కార్యక్రమంలో హీరో కంపెనీ సెక్యూరిటీ ప్రధాన అధికారి కిరణ్ ఉప్పులి ఏడు లక్షల రూపాయలు నగదుకు సంబంధించిన మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా ప్రభుత్వ వైద్యులు సురేష్ అందుకున్నారు.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రోగులకు అందుతున్న వైద్యాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం మందుల నిల్వగదులను పరిశీలించారు. ఈ నేపథ్యంలో మందుల కొరత ఏది లేదన్నారు.కాగా ఆటో అనలైజర్ మిషన్ కు సంబంధించిన కెమికల్స్ లేకపోవడంతో గత ఆరు నెలలుగా మిషన్ నిరుపయోగంగా మారింది.ఈ క్రమంలో ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు.దీంతో చెరివి నడుస్తున్న హీరో మోటార్ కంపెనీ ప్రతినిధుల దృష్టికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తీసుకెళ్లడంతో వేణు వెంటనే వెంటనే కంపెనీ యాజమాన్యం స్పందించింది.ఈ నేపథ్యంలోనే ఆటో అనలైజర్ మిషన్ కు అవసరమైన కెమికల్స్ కొనుగోలుకు 7 లక్షల రూపాయలను ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్,వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి,చిన్నబ్బా,మునికృష్ణయ్య,ప్రభుత్వ వైద్యులు చంద్రన్, సోహిల్,కీర్తి ప్రియ పాల్గొన్నారు.

రాచపాలెంలో ప్రత్యామ్నాయ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండలం పెద్దఈటిపాకం పంచాయతీ రాచపాలెం గ్రామంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు. గురువారం గ్రామ సర్పంచ్ రూబెన్,ఎంపీటీసీ సెల్వి రమణ అధ్యక్షతన, మండల విద్యాశాఖ అధికారి రవి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో రాచపాలెం గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ హాల్ భవనంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ పాఠశాలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి,గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను నాడు నేడు పథకంలో కల్పించామన్నారు.ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనూ విద్యార్థులకు అవసరమైన డెస్కు, కుర్చీలను సమకూర్చినట్టు ఆయన గుర్తు చేశారు.అయితే విద్యార్థులలో విద్యా ప్రమాణాలను పెంచడానికి ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. విద్యారంగంపై అత్యధిక నిధులను వెచ్చిస్తున్న ప్రభుత్వం వైయస్ఆర్సీపీదే అని అన్నారు.కాగా ప్రత్యామ్నాయ ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మరుగుదొడ్లు, టేబుల్స్ కుర్చీలు,విద్యుదీకరణ తదితర పనులకు చెరివి హీరో మోటార్ కంపెనీ రెండు లక్షల 85 వేల రూపాయలను చేయూత అందించి వెచ్చించినట్టు హీరో సెక్యూరిటీ ప్రధాన అధికారి లెఫ్టినెంటు కమాండర్ కిరణ్ ఉప్పిలి చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శేఖర్,రవి రెడ్డి, గోవింద్ స్వామి,వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గోవింద్ స్వామి, శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీబాబు యాదవ్,పరంధాం,సన్నాసయ్య,పలని, ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ2 ఉష పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధించాలంటే ఆర్థిక స్వాలంబన అవసరం : మంత్రి రోజా

మహిళా ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం : నగర పాలక మేయర్ శిరీష

బాలికల పట్ల లింగ వివక్షత చూపకూడదు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్ పర్సన్ : హేమచంద్రా రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : మహిళా సాధికారిత సాధించాలంటే ఆర్థిక స్వాలంబన అవసరం అని రాష్ట్ర యువజన సర్వీసుల, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు.గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇందిర ప్రియదర్శిని ఆడిటోరియం నందు మహిళా సాధికారిత - స్త్రీలు ఉమెన్ కాంక్లేవ్ 2023 అనే సదస్సు కు మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ భారతి, మేయర్ శిరీష, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ హేమ చంద్రా రెడ్డి తో పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సాధికారిత సాధించాలంటే ఆర్థిక స్వాలంబన చాలా అవసరమని తెలిపారు. ఆర్థిక స్వాలంబన సాధించాలంటే మహిళలు ఇతర రంగాలతో పాటు పారిశ్రామిక రంగాల్లో కూడా రాణించాలి అని అన్నారు. ఎవరైతే మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాల్లో సగం కల్పిస్తారో అప్పుడే నిజమైన సాధికారత సాధించడం జరుగుతుందన్నారు. అక్షరాలు దిద్దే స్థాయి నుంచి అంతరిక్షానికి అడుగులు వేసే స్థాయికి మహిళలు వెళ్ళగలరన్నారు. దేశమంతా కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. లింగ వివక్షత రూపుమాపాలంటే అది తల్లిదండ్రుల నుండి మొదలవ్వాలని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ ప్రతి మహిళ నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా విజయం సాధించి ముందుకు వెళ్లాలని తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత వంటి చర్యలు మహిళా సాధికారతకు అడ్డంకులుగా ఉన్నాయి. పేదరికం నిర్మలించడం, మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ మాట్లాడుతూ మహిళలకు సాధికారిత కల్పించడం అనేది ఒక వ్యక్తికి మాత్రమే కాదు ఇది తప్పనిసరి అవసరమని తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడంలోభాగంగా ఈరోజు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మహిళా సాధికారిత - స్త్రీలు అనే సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని కళాశాలలో యూనివర్సిటీల్లోనూ లింగ వివక్షతను నిర్మూలించే దిశగా అనేక చర్యలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. భారతదేశ నైపుణ్యాల నివేదిక ప్రకారం 2023 సంవత్సరంలో పురుషులకంటే మహిళలే ఎక్కువగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. విద్యార్థులను మరింత అభివృద్ధి చెందేలా, ఉద్యోగ అవకాశాలను పొందేలా ప్రోత్సహించేందుకు అన్ని కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో మహిళా సాధికారత సెల్ ని తప్పనిసరి చేయాలని కూడా భావిస్తోంది అన్నారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం విజ్ఞాన సముపార్జన ద్వారా మహిళలకు విముక్తి మరియు నైపుణ్యం పెంపుదల ప్రమేయం అనే విజన్- మిషన్ సాధికార దిశగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా విశ్వ విద్యాలయం మహిళా విద్యకు ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయం బోధన, పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలతో మహిళలను శక్తివంతం చేయడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను అందిస్తూ విద్యార్థులకు సరైన అభ్యాస వాతావరణాన్ని అందించడంలో భాగంగా అనేక మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు ప్రొఫెసర్ రజిని, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్స్ హ్యూమానిటీస్ డీన్ ప్రొఫెసర్ అనురాధ, స్పిన్నింగ్ వీల్స్ లీడ్ పార్ట్నర్షిప్ భువన సుబ్రహ్మణ్యం, చిత్రం నిర్మాత మరియు గురు గ్రూప్ వ్యవస్థాపకురాలు సునీత తాటి, ఫౌండర్ హెడ్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్ టాలెంట్ ఆక్టివేషన్ భావేష్ పటేల్, విశ్వవిద్యాలయం అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమా పథకాలు కార్యక్రమం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం : సంక్షేమ పథకాల పితామహుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గురువారం మండలంలోని కలికిరిండ్లు. ఇందిరాకాలనీ, ఆర్కేవీబీపేట, ఆర్కేవీబీపేట దళితవాడ, రాజుల కండ్రిగ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీపీ లతబాలాజీ,సర్పంచ్ దివ్య, వైస్ ఎంపీపీ మణెమ్మ ఆధ్వర్యంలో కొనసాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి రాష్ట్రంలో మహిళలకు, విద్యార్థులకు పేదవారికి పెద్దపీట వేసి వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అని అన్నారు. డ్వాక్రా మహిళలకు విడతలవారీగా సున్నావడ్డీ, రుణమాఫీ అమలు చేస్తున్నామని వైఎస్సార్ చేయూత ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళలకు 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ.18.750 వారి ఖాతాల్లో జమచేస్తున్నామని, కాపు నేస్తం ద్వారా రూ.15 వేలు, ఈబీసీ నేస్తం పథకం ద్వారా అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు రూ. 15 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలను పట్టించుకోలేదని, నేడు జగనన్న ప్రభుత్వం కుల, మత, రాజకీయాలకు అతీతంగా పథకాలను అందిస్తూ ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుస్తోందని, ఫ్యాన్ గాలికి చల్ల ఉంటున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కలికిరిండ్లు గ్రామంలో కొందరికి ఇళ్లు లేదని మంత్రి దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన మంత్రి వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి గృహ నిర్మాణాలు చేపట్టేల చూడాలని తహసీల్దార్ రవికుమార్ను ఆదేశించారు. అలాగే ఇందిరా కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు మహిలు చెప్పడంతో స్పందించిన మంత్రి సీసీ రోడ్లతో పాటు, డ్రైనేజీ నిర్మాణానికి ఎంత ఖర్చుఅయినా సరే వెంటనే ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామంలో విద్యుత్ తీగలు ఇళ్లపైనే వెళుతుందని చెప్పడంతో విద్యుత్ ఎస్ఈ తో " ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే ఇందిరా కాలనీలో విద్యుత్ తీగలను తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే ఆర్కేవీబీ పేట గ్రామంలో కూడా డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే రాజుల కండ్రిగ గ్రామంలో ఇళ్ల స్థలాలు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని పలువురు కోరడంతో వెంటనే అర్హులైన వారిని గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేయాలని డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అడుగడుగున మంగళ హారతులు, గజమాలలతో సన్మానాలే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి గ్రామాల్లో అడుగడుగున లబ్ధిదారులు మంగళహారతులు పట్టి తిలకాలు దిద్ది, పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతించారు. అదే విధంగా ఇందిరా కాలనీలో జిల్లా కార్యదర్శి గోపి, చలపతి, జ్యోతి, మాజీ ఎంపీటీసీ అన్నపూర్ణమ్మ, గోవిందస్వామి మంత్రిని గజమాలలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఆర్కేవీబీపేట గ్రామంలో సర్పంచ్. దివ్య,దుష్యంత్, లోకనాథరెడ్డి గజమాలలు వేసి ఘనంగా సన్మానించారు. రాజుల కండ్రిగ గ్రామంలో వైస్ ఎంపీపీ మణెమ్మ, రామూర్తి, మణి, భారతి మంత్రికి గజమాలలు వేసి వీర తిలకం దిద్ది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సోముశేఖర్రెడ్డి, బాస్కర్రెడ్డి, రమేష్రెడ్డి, సుధాకర్రెడ్డి, వెంకట్రెడ్డి, విజయకుమార్ రెడ్డి,చిన్నబ్బరెడ్డి, మురళీ, జయరామ్ రెడ్డి, రాజగోపాల్రెడ్డి,జేసీఎస్ పురంధర్, చందురాజు, క్రిష్ణయాదవు, శేషాద్రి, అమీద్, ఎంపీడీవో మోహన మురళీ, ఏడీఈ నాగరాజు, పలువురు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ఆరోగ్యాన్ని అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం:రోజా

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఆరోగ్యాన్ని అందించడమేజగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని, ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన జగనన్న ఆరోగ్య సురక్ష" నభూతో నభవిష్యత్ అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన సర్వీసుల, మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు.పుత్తూరు మున్సిపాలిటీలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష"కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించార ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనపాదయాత్రలో తాను ఇచ్చిన వాగ్దానాలన్నీ కూడా ఈరోజు పేద ప్రజలకు అభివృద్ధిని ఒకవైపు సంక్షేమాన్ని ఒక వైపు అందించడమే కాకుండా ఇంకో అడుగు ముందుకేసి ఈరోజు ఎవరు ఊహించని విధంగా ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష అనే ఒక పథకాన్ని ప్రజల్లోకి తీసుకువచ్చి ప్రతి పేద ప్రజల ఇంటికి మంచి వైద్యాన్ని అందించాలని ఆలోచనతో కృషి చేస్తున్నారని తెలిపారు ఎన్నో అభివృద్ధి తో పాటు సంక్షేమంతో పాటు ఆయన ప్రవేశపెట్టినటువంటి పథకంలో భాగంగా ఈరోజు జగనన్న ఆరోగ్య సురక్ష అనే పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి పేదవాడుకి ఆరోగ్యాన్ని అందించాలని లక్ష్యంతో జగనన్న కృషి చేస్తున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్యశ్రీ కింద కి తీసుకొచ్చిన దాదాపుగా 3300 ప్రొసీజర్లతో నాలుగేళ్లలో 1.40 కోట్ల కుటుంబాలకు 8,865 కోట్ల రూపాయల వినియోగించడం జరిగింది. ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేసుకున్న వాళ్ళు ఇంటికి వెళ్ళాక జీవనోపాధిని కోల్పోయి రెస్ట్ లో ఉంటే ప్రతి రోజుకి 225 రూపాయలు చొప్పున ఐదు వేల రూపాయలు అని మరి వారికి ఆరోగ్య ఆసరా ద్వారా 16 19 లక్షల మందికి 1004 కోట్ల రూపాయల అందించడం జరిగిందని వివరించారు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పిల్లలకి, బాలింతలకు పౌష్టికాహారం కోసం 35 లక్షల మందికి దాదాపుగా 6,687 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని వైఎస్ఆర్ కంటి వెలుగు కింద 113 కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా కంటి పరీక్ష చేసి ఆపరేషన్ చేయించినట్లు చెప్పారు. అత్యవసర అంబులెన్సులు 7,668 , మొబైల్ క్లినిక్ అంబులెన్సులు 910 అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు ఈరోజు ఎవరికి ఏ అవసరం వచ్చినా కూడా ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు 108 గాని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ కానీ 104 అన్నీ కూడా మీకు సర్వీస్ చేస్తున్నారన్న విషయాన్ని మీరు గుర్తించాలని చెప్పారు శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి చూస్తే మొదటి సారి ముఖ్యమంత్రిగా చాలా చిన్నవాడు, ఇంత గొప్ప ఆలోచనలు ఎలా చేస్తున్నారని ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చూస్తే నిజంగా ఆశ్చర్యమేస్తుందని తెలిపారు. పుత్తూరు మునిసిపాలిటీ ఆరోగ్య సురక్షా ద్వారా పల్లూరు, రాచపాళెం, సత్యనారాయణ కాలనీ, దాసరిగుండా గోవిందపాలెం, అంబెద్కర్ సర్కిల్ పిళ్ళారిపట్టు సచివాలయంలలో 7716 మందికి వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 3,962 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటివెలుగు కింద 1400 మందికి పరీక్షలు నిర్వహించగా 140 మందికి కళ్ళ అద్దాలు పంపిణి చేశారు. ఈ సమావేశంలో పుత్తూరు మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, స్టేట్ డైరెక్టర్లు, కమీషనర్, వైద్య ఆరోగ్య అధికారులు, వైస్సార్సీపీ నాయకులూ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : 'జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపలో వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముందుకు వెళ్లారు. రామచంద్రాపురం మండలం కుప్పం బాదూరు గ్రామ పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివార్లలో పూల వర్షం కురిపించి స్వాగతం పలికిన మహిళలు తమ గుమ్మం ముందుకు రాగానే హారతి పట్టి స్వాగతం పలికారు. గ్రామంలో పలు చోట్ల గుమ్మడి కాయలతో దిష్టి తీసిన గ్రామస్తులు తమ అభిమానాన్ని చాటారు. చెవిరెడ్డి చేసిన మేలును ఎన్నటికీ మరువలేమని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డకు అండగా నిలబడి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని మాట ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు సాంకేతిక సమస్య రాకుండా చూడాలని పలువురు మహిళలు విజ్ఞప్తి చేశారు. రూ.5.74కోట్లతో అభివృద్ధి పనులు కుప్పం బాదూరు గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తుడా నుంచి సుమారు రూ.5.73 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడప గడపలో వివరించ డంతో హర్షం వ్యక్తం చేశారు. ఇదే అభివృద్ధి, సంక్షేమ మరో ఐదేళ్ల పాటు అందాలంటే మరోసారి జగనన్నను సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వల్లేటి డిల్లీ రాణి భానుకుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అడ్వైజర్ కమిటీ చైర్మన్ పాతిమపాలు రఘునాథ్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి నాయకులు పాతిమపాలు రమేష్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు చిట్టిబాబు నాయుడు, ముచ్చేలి భాస్కర్ రెడ్డి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపిటిసిలు కృష్ణ వేణి,కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్,మారయ్యరెడ్డి, భాస్కర్ రెడ్డి, సెంథిల్ కుమార్, ఎస్సీ నాయకులు నెల్లేపల్లి వెంకటేష్, విజయ్ అధికారులు వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జీ తెలుగు లో తెలుగు మీడియం ఐస్కూల్, జాబిల్లి కోసం ఆకాశమల్లే ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి: జీ తెలుగులో ఇదివరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు 'తెలుగు మీడియం ఐస్కూల్' అనే విభిన్నమైన నాన్ ఫిక్షన్‌షోతో ప్రేక్షకుల ముందుకు రాబోతోందన్నారు. పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోందన్నారు. బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, జీ తెలుగులో పారంభం కానున్నదన్నారు. వీటి వల్ల రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ మధ్యాహ్నం 12 గంటలకు, మావారు మాస్టారు. సాయంత్రం 4 గంటలకు ప్రసారమవుతాయని చెప్పారు.

సరైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయండి:కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరం రానున్న సాధారణ ఎన్నికలలకు తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గపు ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన విచారణలు సకాలంలో పూర్తి చేసి, 27 అక్టోబర్ 2023 తేదీన ప్రకటించనున్న ముసాయిదా ఓటర్ల జాబితా సమయానికి క్లైములు సిద్ధంగా వుంచుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత బిఎల్వోలకు ఆదేశాలు జారీ చేసినారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో గురువారం బిఎల్వోలకు నిర్వహించిన సమావేశంలో కమిషనర్ హరిత మాట్లాడుతూ డూప్లికేట్ ఓటర్లకు సంబంధించిన ఫారం ఏ విచారణలు చేయవలయునని సూచించారు. ఓటర్లను తొలగించు విషయంలో జాగ్రత్త వహించి, విచారణలు పూర్తి స్థాయిలో చేయవలయునని, మరణ ధ్రువీకరణ పత్రములు ఉన్న క్లైములను మాత్రమే జాబితానుండి తొలగించుటకు సిపార్సు చేయవలయునని, ఒకే ఇంటినందు 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటె వివరాలు సేకరించవలయునని, ఫారం బి నోటీసులు జారీ చేసిన వారి విషయంలో, మరొక్కసారి ఇంటింటికి వెళ్లి విచారణ చేయవలయునని, ఎటువంటి ధ్రువపత్రములు లేకుండా ఓటర్లను తొలగించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమీషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, స్మార్ట్ సిటి జి.ఎం చంద్రమౌళి, నియోజకవర్గంలోని అందరు సూపెర్వైజర్లు, బిఎల్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీయూలో ఏపి శాసనసభా బిసి సంక్షేమ కమిటీ సమీక్ష

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనెట్ హాల్లోచిత్తూరుజిల్లా (పూర్వ) విశ్వవిద్యాలయల పరిపాలకులతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించింది . కమిటీ అధ్యక్షులు రమేశ్ యాదవ్ , సభ్యులు వంశీకృష్ణ లను యస్వీయూ ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ స్వాగతించారు. యస్వీయూలో పాలనాపరమైన పోస్టుల్లో బిసి లకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.యస్వీయూ రిజిస్ట్రార్ ,ద్రావిడ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాల్ రెడ్డి, వేదిక్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.రాధేశ్యామ్, స్విమ్స్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా.అపర్ణ,వెటర్నరీ యూనివర్సిటీ పక్షాన డా.రవి పాల్గొని తమ విశ్వవిద్యాలయాల్లో బిసి విద్యార్థుల అడ్మిషన్లు, ఉద్యోగ రోస్టర్ విధానంపై నివేదికలు కమిటీకి అందజేశారు. కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ తనకు యస్వీయూ పేరు వింటే ఉన్నతమైన గౌరవభావమని,యస్వీయూలో యం. యల్. సి.గా బిసి శాసనసభ కమిటీ అధ్యక్ష హోదాలో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. కమిటీ ముఖ్యమంత్రికి బిసిల అభివృద్ధి సమస్యలపై నివేదికలను తయారుచేసి అందిస్తుందని,వీలైనంత వరకు సత్ఫలితాలకోసం కృషిచేస్తుం దని అన్నారు.కార్యక్రమాన్ని యస్వీయూ బిసి సెల్ అధ్యక్షులు ఆచార్య రమశ్రీ పర్యవేక్షణ చేశారు. డా.పి సి వెంకటేశ్వర్లు , డా.పచ్చూరు నారాయణ గౌడ్, వెంకటాద్రి యాదవ్ ,శివశంకర్ నాయక్ తదితరులు కమిటీకి తమ స్పందనలు తెలియజేశారు.

లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : హెల్త్ కేర్ సెంటర్, చెన్నై వారి సహకారంతో వరదయ్యపాలెం మండలంలోని లోకా ఫౌండేషన్ వారు అభివృద్ధి చేస్తున్న వరల్డ్ మోడల్ గ్రామాలైన ఈ రొజు ఉదయం 7:00 గంటలకు గాంధీ పురం గ్రామం, 10 గంటలకు సంతోష్ పురం గ్రామం నందు జరిగిన ఉచిత వైద్య శిబిరం లో 200 మందికి ఆరోగ్య పరంగ పెద్దలకు మధుమేహం, రక్తపోటు వైద్య పరీక్షలు నిర్వహించి మరియు స్త్రీలకు నెలసరి సమస్యలు, రొమ్ము కాన్సర్ గురించి అవగాహన కల్పించి లొకా ఫౌండేషన్ వారి హెల్త్ కార్డులను ఇవ్వడం జరిగింది. రేపు శుక్రవారం ఉదయం రామీ రెడ్డి పాలెం (రామా పురం) మరియు మధ్యాహ్నం కాంబాకం (కృష్ణా పురం) గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి, రుద్రా దాసాజీ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. %వీ+వీ% హెల్త్ కేర్ సెంటర్ నుండి డాక్టర్లు అనురాధ, మదీనా (స్త్రీల గర్భ కోశ నిపుణులు), ఆనంద్ రాజ్ (చిన్న పిల్లల వైద్యులు), రూపిని (జనరల్ ఫిజిసియన్) మరియు వైద్య సహాయకులు (నర్స్) వైద్య పరీక్షలు నిర్వహించారు.

సబ్‌ఎడిటర్ కావలెను

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక తిరుపతి ఎడిషన్ కార్యాలయంలో పనిచేయుటకు సబ్‌ఎడిటర్ కావలెను. ఇతర పత్రికల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

డిగ్రీ ఉత్తీర్ణులైన వారు అర్హులు

సంప్రదించవలసిన చిరునామా

ఎడిషన్ మేనేజర్
విశాలాంధ్ర దినపత్రిక
9-91/5, దామినేడు, ఇందిరమ్మ గృహాలు ఎదురుగా, తిరుపతి రూరల్.
సెల్: 94909 52129

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

అర్బన్ లేఔట్ ఇళ్లను పరిశీలించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర - పుంగనూరు: పేదలందరికీ ఇల్లు నవరత్నాల్లో భాగంగా ఈనెల తొమ్మిదవ తేదీన సామర్లకోటలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పూర్తయిన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగునున్న సందర్భంగా పుంగనూరు మండలంలోని గూడూరు పల్లి వద్ద అర్బన్ లేఔట్ లో నిర్మాణాలు పూర్తయిన పేదల గృహాలను అదే రోజున మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అర్బన్ లేఔట్ లో ఉన్న ఇండ్లను ప్రారంభం చేయనుండడంతో ముందస్తుగా ఆ ప్రాంతాన్ని జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి గురువారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఇండ్లు ప్రారంభోత్సవం నాటికి విద్యుత్ సదుపాయాలు రహదారుల తో పాటు మౌలిక వసతులు అన్ని ఉండేలా చర్యలు చేపట్టాలని సంబంధిత వారికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరూ సంతోషంగా ఈనెల తొమ్మిదవ తేదీన గృహ ప్రవేశాలు చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశమై మండలంలో నిర్మాణం అవుతున్న గృహాలన్నీ త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి ఎంపీడీవో సిహెచ్ నారాయణ తాసిల్దార్ పి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం ఉచితంగా అందాలి

జిల్లా ప్రత్యేక అధికారి : శ్యామలరావు

విశాలాంధ్ర - పాకాల : ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం ఉచితంగా అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం అని ఆ దిశగా అధికారులు ,వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని జగనన్న సురక్ష జిల్లా ప్రత్యేక అధికారి శ్యామలరావు తెలిపారు. గురువారం పాకాల మండలంలోని గాధంకి జిల్లా ఉన్నత పాఠశాల పాఠశాలలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తో కలిసి శ్యామలరావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రజలకు ఆర్థిక భారం లేకుండా మంచి వైద్య చికిత్సలు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష పై విస్తృత ప్రచారం కలిగించి ప్రజల్లో అవగాహన పెంచాలని సిబ్బందికి తెలియజేశారు. అనంతరం గాదంకి సచివాలయ పరిధిలో 810 కుటుంబాలకు వైద్య సేవలు మంజూరు టోకెన్లు ను పరిశీలించారు. గ్రామంలో ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య సురక్ష పై అవగాహన, వైద్య పరీక్ష టోకెన్లు పై ఆరా తీశారు. క్యాంపులో ఏర్పాటుచేసిన కేస్ సీటు , డాక్టర్ల పనితీరు , మందుల పంపిణీ , ఆరోగ్యశ్రీ రిఫరల్ కౌంటర్, శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాళ్లను తనిఖీ చేశారు . ఈ కార్యక్రమంలో డిఎల్డీవోలు సుశీల దేవి ,ఆదిశేషారెడ్డి , డిఎంహెచ్ఓ శ్రీహరి , ఎంపీడీవో ప్రభాకర్ ,సర్పంచ్ సీతమ్మ పీహెచ్ సి వైద్యులు మురళీకృష్ణ , ప్రజలు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల లావాదేవీలకు సంబంధించి గురువారం డ్వామా పీడీ ఆధ్వర్యంలో మండల స్థాయి బహిరంగ చర్చావేదిక నిర్వహించారు. ఇందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కూలీల వేతనాలు మొత్తం 7.93 కోట్లు.కాగా మెటీరియల్ కాంపోనెంట్ కింద 2.50 కోట్లు, మొత్తం 10.48 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ మొత్తం నుండి కేవలం 8500 రూపాయలు వేతనాల నుండి మరియు 2800 రూపాయలు మెటీరియల్ కాంపోనెంట్ నుండి రికవరీకి సిఫార్సు జిల్లా అధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రావు,జిల్లా విజిలెన్స్ అధికారిని భాగ్యలక్ష్మి, ఎపిడి శోభన్ బాబు,ఎపిఓ ఇందు,ఎంపిపి నాగరాణి,స్థానిక సర్పంచ్ శిల్ప,ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా అణిచివేతలు...కక్ష సాధింపులు:మాజీ మంత్రి

విశాలాంధ్ర - గంగవరం : ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గురువారం గంధ్రజుపల్లి గ్రామపంచాయతీ గ్రామాల్లో పర్యటించిన ప్రజలు పలు సమస్యలను ఆయనకు ఏకరువు పెట్టుకున్నారు. ప్రధానంగా వైకాపా కక్ష సాధింపుతో టిడిపి సానుభూతిపరులనే అక్కస్సు తో రేషన్ కార్డులు, పింఛన్లను తొలగిచ్చేసారని, అర్హులైన చాలామంది లబ్ధిదారులకు ఇళ్లు రాకుండా చేశారని మొరపెట్టుకున్నారు. మరి కొంతమంది తమను అక్రమంగా కేసులలో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇంకొంతమంది తమ భూములను అక్రమంగా లాక్కొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇక అభివృద్ధి విషయంలో ప్రశ్నిస్తే వైకాపా నాయకులు తమపై దాడులకు యత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై స్పందించిన మాజీమంత్రి రాబోయేది టిడిపి ప్రభుత్వమేనని ప్రభుత్వం ఏర్పడ్డాక సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ఎవరు అధైర్య పడొద్దు అంటూ ఆయన వారికి భరోసా కల్పించారు.కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే జగనన్న సురక్ష లక్ష్యం

విశాలాంధ్ర - ఐరాల : గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించడమే జగనన్న సురక్ష కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అని పంచాయతీ కార్యదర్శి బేబీ తెలియజేశారు. ఐరాల మండలం, ఇరువారం పల్లె గ్రామ సచివాలయ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాంపల్లిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ సీట్, రేఫరల్ కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే బి.పి, షుగర్, రక్త పరీక్షలు వంటివి నిర్వహించారు. ప్రత్యేక వైద్య నిపుణులచే డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగు ద్వారా కంటి పరీక్ష శిబిరాలను ఏర్పాటు చేసి ఉచిత కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బేబీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజల కోసం వైద్యాన్ని పేదలకు మరింత దగ్గరకు చేర్చేందుకు తీసుకువచ్చిన గొప్ప కార్యక్రమమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సర్పంచ్ స్వర్ణ, ఇరువారం పల్లె సర్పంచ్ సులోచన, వైద్య బృందం డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ పూర్ణ లత, డాక్టర్ గీతా కుమారి, డాక్టర్ శరవణ శ్రీనివాస్, డాక్టర్ రమణారావు, సిహెచ్ఓ సుగుణవతి, పి .ఎం. ఓ హరి,పీహెచ్ఎన్ జీవకల, కంప్యూటర్ ఆపరేటర్ ఉమాపతి, సూపర్వైజర్ చిన్నమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్ బాబు,ఎంఎల్హెచ్ పి.లు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా కల్ప వృక్ష వాహన సేవ

విశాలాంధ్ర - ఐరాల : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా గురువారం అంగరంగ వైభవంగా కల్పవృక్ష వాహనంపై సిద్ధి, బుద్ధి, సమేతుడైన శ్రీ వర్సిద్ధి వినాయక స్వామి ఊరేగితు భక్తులను అలరించారు. ఈ కార్యక్రమానికి ఈవో ఏ .వెంకటేశు పూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉత్సవాలలో పుష్ప పల్లకి సేవ, కల్ప వృక్ష వాహనం, తెప్పోత్సవం వంటి సేవలు ప్రధానమైనవి. ఇందులో కల్పవృక్ష వాహనానికి ఆలయ వర్ష ఉభయదారులైన ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఆలయ అర్చకులు, సిబ్బంది ఉభయ దారులుగా వ్యవహరించారు. ప్రతి ఏడాది స్వామివారికి కల్పవచ్చా వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. అదేవిధంగా గురువారం ఉదయం వేకు జామున నాలుగు గంటలకు స్వామివారి మూలవిరాట్ కు వివిధ రకాల పరిమళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, చందన అలంకరణ సేవ నిర్వహించారు. అలాగే వివిధ రకాల సుఖంగా ద్రవ్యాలతో అభిషేకించి స్వామి వేద పండితుల మంత్ర ఘోష నడుమ నైవేద్యం సమర్పించారు. పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్ .బాబు స్వామివారిని దర్శించుకుని, కలిశాల ఊరేగింపులో ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం భక్తులకు స్వామివారి చేత ప్రసాదాలు పంచామృతం పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధానాలయంతో పాటు గర్భాలయం, అంత్రాలయం, అన్వేటి మండపం, సుభద మండపాలను అరటి బొద్దెలు, మామిడి తోరణాలు, వివిధ రకాల పరిమళ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ శోభయానంగా అలంకరించారు. 108 పాల కలశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం సిద్ధి, బుద్ధి, సమేతుడైన స్వామిని వివిధ రకాల పరిమళ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన కల్ప వృక్ష వాహనంపై ఉంచి కాణిపాకం పురవీధుల గుండా మంగళ వాయిద్యాలు నడుమ అత్యంత వైభవంగా ఊరేగించారు. ఈ సందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో ఏ వెంకటేశు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ చైర్మన్ ఏ ..మోహన్. రెడ్డి, ఈ ఈ వెంకటనారాయణ, ఏ ఈ ఓ లు ఎస్ .వి. కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని హేమమాలిని, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, పర్యవేక్షకులు రంగస్వామి, శ్రీధర్ బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు బాబు,సురేష్, ఆలయ సిబ్బంది మరియు స్థానిక ఉబయదారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నగర పాలక సంస్థ కార్యాలయం ముందు కార్మికులు నిరసన

కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తప్పదు

ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు

విశాలాంధ్ర- చిత్తూరు:చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో అధికారుల జాప్యం నికి వ్యతిరేకంగా చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ఏఐటియుసి నాయకత్వంలో గురువారం నిరసన కార్మికులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు యస్.నాగరాజు మాట్లాడుతూ కార్మికులు తక్కువగా ఉన్నచోట ఎక్కువగా ఉన్న కార్మికులను మార్పు చేసి కార్మికులకు పని భారం తగ్గించాలని ,కార్మికులను మార్పు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వల్ల పనిబారం తో కార్మికులకు కష్టతరంగా ఉన్నదని వాపోయారు. పుష్కట్ మరమత్తు చేయాలని, పుష్కట్టు ఇద్దరు కార్మికులను కేటాయించాలని అనేక దఫాలు అధికారుల దృష్టికి తెస్తున్న మరమ్మతుకు నోచుకోకపోవడం, కేటాయించకపోవడం బాధాకరమన్నారు. కార్మికులకు బకాయి పడ్డ యూనిఫారం, సోపు ,నూనె, చెప్పులు, రానున్నది వర్షాకాలం అయినందున ప్రతి మగ, మహిళా కార్మికునికి రైన్ కోట్ ఇవ్వాలని, మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాసం కల్పించాలని, కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులకు బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ,గత నెల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్, హెల్త్ ఆఫీస్ సమర్పించినప్పటికీ సమస్యల పరిష్కారం కానందున ఈ రోజు నిరసన చేయవలసి వచ్చిందని అన్నారు.ఇప్పటికైనా కమిషనర్ హెల్త్ ఆఫీసర్ జోక్యం చేసుకొని తమ పరిధిలోని కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో వివిధ రూపంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు హెచ్చరించారు. నిరసన అనంతరం అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్‌కు వినతి పత్రం సమర్పించడంతో సమస్యలన్నీ ఒక్కొక్కటిగా అసిస్టెంట్ కమిషనర్ దృష్టికి తేవడంతో మీ సమస్యలను కమిషనర్, హెల్త్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ సలహాదారులు వి. సి. గోపీనాథ్ ఏఐటీయూసీ నాయకులు కే.మణి , డి.దొరస్వామి చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయశంకర్, సురేష్, సుగుణ, వినాయక,సుకన్య,చిత్ర, రవి, ఈశ్వర్ ఇతరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష : ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర - చిత్తూరు : ప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ కాజూరు పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో బీఎస్ కన్నన్ పాఠశాల ఆవరణంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ పర్యవేక్షించారు. వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన కౌంటర్లను సందర్శించి రోగులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విభాగాల వారీగా అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులకు సంతృప్తికర స్థాయిలో వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. రోగుల పరీక్ష కేంద్రంలో ఎమ్మెల్యే బీపీ పరీక్ష చేయించుకున్నారు. వైద్య శిబిరంలో నగరంలో వివిధ విభాగాల్లో ప్రముఖులైన వైద్యులు వైద్య సేవలు అందించారు. నగర మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నగర ప్రజలు సద్వినాగం చేసుకోవాలని కోరారు.నగర కమిషనర్ అరుణ మాట్లాడుతూ నగరంలోని ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలోనూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని.. వాలంటీర్లు, ఏఎన్ఎంలు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి, వైద్య పరీక్షలు చేసి టోకన్లు ఇస్తున్నారన్నారు. వైద్య శిబిరం లోనూ టోకెన్లు జారీ చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతీదేవి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ రాంగణేష్, సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా.లోకేష్, సీఎంఎం గోపి, కార్పొరేటర్లు, నగర పాలక అధికారులు పాల్గొన్నారు.

ఏపి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు:డిఈవో

విశాలాంధ్ర-పలమనేరు :విద్యారంగంలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని దీనిని మనం చిత్తశుద్ధితో అమలు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని చిత్తూరు జల్లా విద్యాశాఖాధికారి విజయేంద్ర రావు ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు.స్థానిక బాలికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వైఎస్ఆర్ టీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న నాడు -నేడు పనులు పాఠశాలలలో కలిపిస్తున్న మౌలిక వసతులు దేశానికే ఆదర్శ మన్నారు. అనంతరం జిల్లా గౌరవ సలహాదారు సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ గత 40సంవత్సరాల చరిత్రలో విద్యారంగంలో ఇటువంటి విప్లవాత్మకమైన మార్పులు రాలేదన్నారు. ఉపాధ్యాయులు కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యువరాజారెడ్డి, జయకాంత్ జిల్లా పరిషత్ సాంఘీక సంక్షేమ సలహా మండలి చైర్మన్ అమరనాథ్, ఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, పలమనేరు నియోజక వర్గ పరిధిలోని మండల విద్యాశాధికారులు ప్రసంగించారు. అనంతరం విద్యాశాఖాధికారిని, పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్ఆర్ టీఎఫ్ ఉపాధ్యక్షులు పుష్పావతి, కోశాధికారి ఏ.ఆర్. కుమార్, కార్యదర్శులు పట్టాభి రామయ్య, రోషన్ ఆలీఖాన్,కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షులు గిరిధర మూర్తి,తో పాటు 300మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు:టిడిపి

విశాలాంధ్ర -బంగారుపాళ్యం :రాజకీయ కక్షతోనే టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు టిడిపి నాయకులు ఆరోపించారు. గురువారం మండల కేంద్రమైన బంగారుపాళ్యంలో నిర్వహించిన రిలే దీక్షలకు నియోజకవర్గంలోని పూతలపట్టు, ఐరాల ,తవణం పల్లె ,యాదమరి మండలాల నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోదండ యాదవ్ మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కోక ప్రకాష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీలు వెంకటేశ్వర చౌదరి, లత నాయకులు దొరబాబు చౌదరి, మొరార్జీ, అమర్నాథ్ నాయుడు, లోకనాథ్ నాయుడు, జనార్ధన్ గౌడ్, భాష్యం వంశి, మంజునాథ్ కమలనాథరెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-కల్లూరు :మెరుగైన వైద్యం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష అని జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం దేవళం పేటలో సర్పంచ్ ఉషారాణి నరసింహులు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు హేమ సుందర్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు నాదముని రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మురవత్ భాష, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, వైద్యధికారిణిలు జానకి రావు, షమామ రెహమాన్ అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి ,రమాదేవి, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

బెస్ట్ పేపర్ అవార్డు మదర్ థెరిసా విద్యార్థులు

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ విద్యార్థులకు బెస్ట్ పేపర్ అవార్డు ఎంపికైనట్లు కరెస్పాండ్ రవీంద్ర బాబు తెలిపారు. రెండురోజుల క్రితం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రములోని నిట్ లోజరిగిన సదస్సులో మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పురుషోత్తం విద్యార్థి సమర్పించిన తీసిస్ కు బెస్ట్ అవార్డు వచ్చినట్లు తెలిపారు. అవార్డు పొందిన విద్యార్థిని కళాశాల యాజమాన్యం రాజేంద్ర రెడ్డి, చైర్మన్‌సునీల్,ప్రిన్సిపాల్ లక్ష్మికాంతరెడ్డి ప్రతేకంగా అభినందనలు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ కోడిగుండ్ల పల్లి కి చెందిన సుశీలమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి యభై వేల రూపాయల చెక్కును మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ఎంపీపీ సుబ్రహ్మణ్యంలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుశీలమ్మ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సలకు సంబంధించిన వివరాలను మీ ఇంటికి మీ ఎమ్మెల్సీ కార్యక్రమం సందర్భంగా ఎంఎల్సీ భరత్అ కు అర్జీ రూపంలో సమర్పించారని వెంటనే స్పందించిన చిత్తూరు జిల్లా ఎంఎల్సీ భరత్ కు ఖ్యమంత్రి సహాయ నిధి కి సిఫార్సు చేయడంతో గురువారం యాభై వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో బందార్ల పల్లి సర్పంచ్ రాజగోపాల్, మండల కోఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, కేశవరెడ్డి, పాల్గొన్నారు

పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-చౌడేపల్లె : అంతర్జా తీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కా రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా,పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం నుంచి ఏ.వి సుబ్రహ్మణ్యం (సెకండరీ గ్రేడ్ టీచర్),ఎంపియుపి పాఠశాల కాగతి,ఏ.భారతి (స్కూల్ అసిస్టెంట్ గణితం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి,డి.తులసి నాగరాజు (సెకండరీ గ్రేడ్ టీచర్) ప్రాథమిక పాఠశాల పందిళ్ళపల్లి వీరు ముగ్గురు కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకోవడం జరిగింది.విద్యార్థుల విద్యాభివృద్ధికి,పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న ఫలితంగా వీరికి ఈ పురస్కారాలు వరించడం గర్వించదగ్గం విషయమన్నారు. మండలం నుంచి ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు పొందడం చాలా ఆనందంగా ఉందని చౌడేపల్లి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి వీరికి అభినందనలు తెలియజేయడం జరిగింది.అదేవిధంగా వీరు భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని వారు ఆకాంక్షించారు.అనంతరం అవార్డు గ్రహీతలైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ అవార్డులు తమ బాధ్యతను మరింత పెంచాలని, ఇదేస్ఫూర్తితో పనిచేసి మరింత మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని స్పష్టం చేశారు.

రెండు కుటుంబాలను

ఒక్కటి చేసిన పలమనేరు సీనియర్ సివిల్ న్యాయమూర్తి

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు పట్టణమునకు కూత వేటు దూరంలో ఉన్న ఒక కమర్షియల్ ల్యాండ్ ప్రాపర్టీ విషయమును సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు పెండింగ్ లో ఉన్న ధావాను గురువారం సీనియర్ సివిల్ న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు ఇద్దరు కక్షిదారులను మరియు వారి తరఫున న్యాయవాదులను పిలిపించి ఇరు కక్షిదారులతో సామరస్యమైన పరిష్కారంతో ఏదైనా సాధించగలమని నచ్చజెప్పి వారిని రాజీమార్గంలో పరిష్కారం చేసుకోవాలని ఆదేశించారు.రాజీ పడితే ఇద్దరు గెలుపును పొందిన వారవుతారని తెలిపారు.అందుకు రెండు వైపులా కక్షిదారులు వారి యొక్క న్యాయవాదులు కె .లక్ష్మీపతి,కె.రెడ్డప్ప, సివిల్ న్యాయమూర్తి పి. శ్రీనివాసరావు,ఈ యొక్క సమస్యను పరిష్కరించబడినది. ఈ యొక్క ప్రాపర్టీ విలువ సుమారు మూడు కోట్ల వరకు ఉండవచ్చని పరిగణించారు. ఈ కేసుతోపాటు మరో రెండు సివిల్ దావాలను పరిష్కరించబడినదని తెలిపారు.

టిడిపి కార్యకర్త మృతి

కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలో మనేంద్రం గ్రామ పంచాయతీ అత్తికుప్పం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త కేశవరెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అనంతరం పార్టీ తరపున మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం గా పదివేల రూపాయల నగదును అందజేశారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నర్సింహులు, రామలింగారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మహ్మద్ రఫీ, వెంకటాచలపతి, ఆదిల్ బాషా , వెంకటరమణ, రఘు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష: ఎంపీపీ

విశాలాంధ్ర- పుంగనూరు: మండలంలోని సింగరి గుంట పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయం నందు గురువారం రోజున జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల అధికారి నారాయణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పికేయం అభివృద్ధి చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాజీ చైర్మన్ నాగరాజు రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య జగనన్నసురక్ష కార్యక్రమాన్ని తీసుకొని రావడం జరిగింది అన్నారు దీనివలన ప్రజా ఆరోగ్యం మెరుగుపడడంతోపాటు ఎప్పటికప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు అందుతాయన్నారు. ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తేవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామ ఆర్టీసీ మద్దూర్ యూనియన్ నాయకులు జయరామరెడ్డి వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి చెంగారెడ్డి యువ నాయకులు రాజశేఖర్ రెడ్డి రమణ డాక్టర్లు ఆశ వర్కర్లు సచివాలయ అధికారులు వాలంటీర్లువైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుందని వెదురుకుప్పం ఎస్సై రమేష్ బాబు తెలిపారు. వివరాలలోకి వెళితే మండలంలోని పచ్చికాపల్లం పరిధిలో ఎర్రగుంట పల్లి కనుమ వద్ద టిప్పర్, స్కూటర్ డీ కొనడం తో స్కూటరిస్టు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు శ్రీరంగరాజపురం మండలం రాఘవరాజపురానికి చెందిన మనోహర్(28) గా పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.అనంతరం పోస్టుమార్టం నిర్వహించారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

జగనన్నని మళ్లీ సీఎం చేయాలి

తుడా చైర్మన్ : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - పాకాల : రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో ఉప్పరపల్లి , సూరినేని వారి పల్లి , అగ్రహారం, నన్నూరి వారి పల్లెలలో మోహిత్ రెడ్డి గడపగడపకు మహాపాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వ పథకాల తో సమృద్ధిగా సహకారం అందిస్తున్నారని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గం లోని పల్లెలు శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని అదే స్ఫూర్తితో తాను కూడా పనిచేస్తానని వచ్చే ఎన్నికల్లో తనని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి కార్పొరేటర్లకు షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు కార్పొరేషన్ పరిధిలోని నలుగురు వైసిపి కార్పొరేటర్లకు జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ గురువారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల జరిగిన నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో నగర మేయర్ అముదాను నిర్బంధించారని మేయర్ చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు ఈ నోటీసులు జారీ అయ్యాయి. ఇందులో ఏడో డివిజన్ కార్పొరేటర్ డిప్యూటీ మేయర్ రాజేష్ రెడ్డి, 43వ డివిజన్ కార్పొరేటర్ వెంకటరమణ, ఒకటవ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్, 27వ డివిజన్ కార్పొరేటర్ ఇందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు నోటీసులు జారీ చేశారు. నగర మేయర్ అముదా ను నిర్బంధించినందుకు పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయకూడదో నాలుగు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసుల్లో తెలిపారు.

డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డికి ఘన సన్మానం



విశాలాంధ్ర- పలమనేరు : నియోజకవర్గ పరిధిలోని పెద్దపంజాణి మండలంలోని రాయల్ పేట గ్రామానికి చెందిన డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డికి చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారుడుగా ఎంపికైన సందర్భంగా జిల్లా దళిత నాయకుడు సామాజిక సేవా కార్యకర్త కే. చిన్న డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి గారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆయన సేవలు గుర్తించిరాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో ఇంకా మంచి ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గం ఏర్పాటు

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ చెందిన జిల్లా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఉన్న కార్యవర్గానికి పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. గురువారం చిత్తూరులోని డిఆర్డిఏ సమావేశం మందిరంలో జిల్లా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా ఐరాల మండలానికి చెందిన సుకన్యను, ఉపాధ్యక్షురాలుగా గుడిపల్లి మండలానికి చెందిన అన్నపూర్ణ, కార్యదర్శిగా గంగవరం మండలానికి చెందిన అనిత, సంయుక్త కార్యదర్శిగా పలమనేరుకు చెందిన కృష్ణవేణి, కోశాధికారిగా పెద్దపంజాణి మండలానికి చెందిన హేమలత ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను ఏపీ డి రవి కుమార్, డిపిఎం వెంకటేశులు పర్యవేక్షించారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

మెడికల్ కాలేజ్‌లో కార్మికుల వేధింపులకు నిరసనగా ఆందోళన

విశాలాంధ్ర -తిరుపతి : మెడికల్ కాలేజీలు" ఏ-వన్ సర్వీసెస్"- కాంట్రాక్టు కింద పనిచేస్తున్న కార్మికులపై సూపర్వైజర్ల వేధింపులకు నిరసనగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ హాజరై ప్రసంగించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 వేల రూపాయల వేతనం ఇవ్వాల్సి ఉండగా 11900 మాత్రమే ఇస్తున్నారని పిఎఫ్ కార్మికుల జీతాల్లో కట్ చేస్తున్నా- రెండు సంవత్సరాలుగా పీఎఫ్ కార్మికుల ఖాతాల్లో జమ చేయడం లేదని అనేకసార్లు కాంట్రాక్టర్ దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా భయపడిన కాంట్రాక్టర్ కార్మికులను ఇబ్బంది పెట్టి 16,000 వేతనం ఇస్తున్నట్లు ఒక్కో కార్మికు రాలిని రూముకు పిలిపించుకొని సెల్ ఫోన్ తీసి స్విచ్ ఆఫ్ చేసి బెదిరించి సంతకాలు పెట్టించుకోవడం జరుగుతోందని ఇదేందని ప్రశ్నిస్తే అడిగినందుకు యూనియన్ నాయకులను అక్రమ బదిలీలు చేయడం జరుగుతుందని ఇది చాలా దుర్మార్గమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గిరిబాబు ఎన్జీవో సంఘం అధ్యక్షులు సురేష్ బాబు. పిఆర్‌టి కిరణ్ లు. ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ చంద్రశేఖర్ రెడ్డి. శ్రీరాములు .సర్దార్ శివ. వై యెస్ మణి. ఆటో శివ. కేసి సుబ్రమణ్యం. సీపీఐ నాయకులు మోహన్ రెడ్డి.పద్మనాభ రెడ్డి. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర .నరసింహులు. యూనియన్ నాయకులు ఏపీ బాల వెంకటేష్ సురేష్ అల్లాబకస్ ప్రమీల వరలక్ష్మి సునీల్ సుజాత బుజ్జమ్మ మంజుల హేమావతి కార్తీక్. మీన పాల్గొన్నారు

తంబిరెడ్డి మనోహర్ రెడ్డి ఇంట కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి తండ్రి తంబిరెడ్డి కృష్ణారెడ్డిని గురువారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. గురువారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పట్టణంలోని అగ్రహారపేటలో ఉన్న తంబిరెడ్డి మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకుని అనారోగ్యంతో బాధపడుతున్న తంబిరెడ్డి కృష్ణారెడ్డిని పరామర్శించారు. తమ తండ్రి కృష్ణారెడ్డి వయస్సు మీద పడిన కారణంగా అస్వస్థత కు గురయ్యారని మనోహర్ రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. దీనితో ధైర్యంగా ఉండాలని మనోహర్ రెడ్డికి ఎమ్మెల్యే సూచించారు. వారి వెంట తంబిరెడ్డి మనోహర్ రెడ్డి సోదరుడు రమేష్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, ఎన్డీసీసీబీ మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, ఓజిలి మండల వైసీపీ కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి,నవోదయ హైస్కూల్ కరస్పాండెంట్ పద్మనాభ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ భావన్,హరి రెడ్డి ఉన్నారు.

దసరా ఉత్సవాలు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రతాప్ స్వామిజీ

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని సూరావారిపల్లి లో జరుగనున్న దసరా ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామిజీ పిలుపునిచ్చారు దసరా మహోత్సవాలు ఈనెల 15 నుంచి ప్రారంభమై 24వ తేదీతో ముగిస్తుందని స్వామీజీ తెలిపారు గురువారం రాయలచెరువు కట్ట కింద వద్ద గల రాయలవారి మండపంలో దసరా మహోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సూరావారిపల్లి లో జరుగనున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అమ్మవారి అవతారంలో అలంకరణ చేసి అనుప్పల్లి నుంచి నెమళ్ళు గుంట పల్లి, నూతిగుంటపల్లి, బీరమాకులకండ్రిగ, వేపకుప్పం,నెత్తకుప్పం, తిమ్మరాజు పల్లి,గొల్లపల్లి, రాయలచెరువుకట్ట, కుప్పంబాదూరు, తాటిమాకులకండ్రిగ, రామానాయుడు కండ్రిగ, మీదుగా పరమాల వరకు అన్ని గ్రామాలలో స్వామి వారిఊరేగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లోని భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయాలని దసరా మహోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే రాయలవారి మండపంలో 24న శ్రీ కాలభైరవ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏకవీర సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జగన్ కక్ష పూరిత రాజకీయాలను మానుకోవాలి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : మోసపూరితమైన వాగ్దానాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకాన్ని మాయ చేసి, ఒక్క ఛాన్స్ ఇవ్వండి మీ జీవితాలను మార్చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యర్థులపై చేస్తున్న కక్ష పూరిత రాజకీయాలను మానుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు.జరగనిది జరిగినట్లుగా, లేనిది ఉన్నట్లు భ్రమలు కల్పించి జరగని నేరాలలో ప్రత్యర్థులను ఇరికించి వారిని రాజకీయంగా అణచివేయాలన్న కుట్రలో భాగంగానే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పైన నిరాధారమైన ఆరోపణలతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.ఎవరెన్ని అవినీతి ఆరోపణలు చేసినా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో ప్రపంచ దేశాలే స్ఫూర్తివంతమైన నాయకుడిగా గౌరవించబడుతున్న చంద్రబాబు నాయుడు గారి కీర్తి ప్రతిష్ఠలను ఎవ్వరూ చెరిపేయలేరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డా.జి.దశరధాచారి, రెడ్డివారి గురవారెడ్డి, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, గిరిజన విభాగం తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు యం.సుబ్బయ్య, యస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపీనాథ్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ భాష, వాణిజ్య విభాగం మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి వాకచర్ల గుర్రప్ప శెట్టి, టి.ఎన్.టి.యు.సి. శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, మాజీ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ నారాయణ, శ్రీకాళహస్తి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు దొరైరాజ్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, మాజీ వైస్ ఛైర్మన్ ఖాదర్ బాషా, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, మైనారిటీ విభాగం నాయకుడు అస్మత్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు కార్యదర్శి ఎం.ఎస్.రెడ్డి, టిఎన్ టియుసి తొట్టంబేడు మండల అధ్యక్షుడు చింత గింజల సునీల్, యస్సీ విభాగం శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు కూలీ సన్నీ, తిరుపతి పార్లమెంట్ యువత విభాగ కార్యదర్శి యాదగిరి, శ్రీకాళహస్తి టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, తొట్టంబేడు యువజన విభాగవ అధ్యక్షులు పవన్ నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ శ్రీకాళహస్తి టౌన్ అధ్యక్షులు కోబాక లక్ష్మణ్, తెలుగు ప్రొఫెషనల్ వింగ్ శ్రీకాళహస్తి సన్నపు గౌతమ్ రెడ్డి, వెంకటరత్నం నాయుడు, పురుషోత్తం నాయుడు, మణికంఠ, సురేష్ ఆచారి యువత నాయకులు, పాల్గొన్నారు.

అందరికి ఆరోగ్యం జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం
- శ్రీకాళహస్తీశ్వరాలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్న లక్ష్యంగా ఇంటింటికి వైద్యాన్ని తీసుకొచ్చారని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని బాబు అగ్రహారం, కోనేరు మున్సిపల్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక్ శ్రీనివాసులు, వైసిపి నాయకురాలు పవిత్ర రెడ్డి విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించి ఎలాంటి వైద్య పరీక్షలు చేస్తున్నారు, ఎటువంటి చికిత్స అందిస్తారు వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వయ్యాల కృష్ణారెడ్డి, గుమ్మడి బాలకృష్ణయ్య, పసల సుమతి, చిట్వేలు జై గోపాల్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఎమ్మార్ మురళి యాదవ్, పూడి రవి, ప్రమీలమ్మ, జయశ్రీ, ఇందిరా, రుష్యేంద్రమని, మున్సిపల్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓడూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - చిల్లకూరు : ఓడూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి సర్పంచ్, జడ్పీటీసీ శీనయ్య, వైద్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్థులు, ప్రజలు , వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు బూతు సుబ్రమణ్యం, మాజీ వైఎస్సార్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి పరంధామిరెడ్డి తదితరులు హజరు కావడం జరిగింది. తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేందుకు ఇలాంటి మంచి పనులు దోహదపడుతాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం ఉచితంగా అందాలి : స్పెషల్ ఆఫీసర్
జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించండి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం ఉచితంగా అందించాలన్నదే రాష్ట్రప్రభుత్వ ముఖ్యుద్దేశ్యమని ఆదిశగా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు అన్నారు. అధికారులు, వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులపై విస్తృత ప్రచారం కల్పించి చిన్నపాటి జ్వరం, ఇతరత్రా వున్నా వైద్యసేవలు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి సూచించారు. గురువారం ఉదయం నుండి జిల్లాలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను జిల్లా కలెక్టర్ తో కలసి స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు సూచనలు చేసారు. ముందుగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ గత నెల తేది 30 నుండి ఈ నెల 4 వరకు జిల్లాలో 66 సచివాలయాల పరిధిలో ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను నిర్వహించి 24 వేల మందికి పైగా ఓపి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అందులో పాటశాల పిల్లలకు , గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహణ, కంటివెలుగు కార్యక్రమం క్రింద 1240 మందికి కంటి అద్దాలు పంపిణీ, 570 మందిని ఆరోగ్యశ్రీ సేవలకు రెఫర్ కు సూచించామని వివరించారు.

ఆకస్మిక తనిఖీలు :

గాదంకి సచివాలయ పరిధిలో 828 కుటుంబాలకు గానూ 810 కుటుంబాలకు వైద్యసేవల టోకెన్లు మంజూరు రికార్డులను పరిశీలించారు. గ్రామంలో పర్యటించి నాగరాజమ్మ, రేవతి , నాగరత్నమ్మ, శ్రీహరి , సుశీలమ్మ ఇళ్ళ వద్దకే వెళ్లి ఆరోగ్యసురక్ష పై అవహగన , వైద్యపరీక్షల నిర్వహణ, క్యాంపులకు హాజరు కావాలని ఇస్తున్న టోకెన్ల పై అరా తీసారు. వాలింటర్లు , వైద్య సిబ్బంది హాజరయి వైద్య పరీక్షలు చేపట్టారనే వారి సమాదానికి సంతృప్తి వ్యక్తం చేసారు. అంతరం క్యాంపులో ఏర్పాటు చేసిన కౌంటర్లు కేస్ షీట్,డాక్టర్ అలాట్ మెంట్ , మందుల పంపిణీ , ఆరోగ్యశ్రీ రెఫరల్ కౌంటర్ , ఐసి డి ఎస్ పౌష్టికాహార స్టాల్స్ తనికీ నిర్వహించి వైద్య సేవల కు హాజరయిన ప్రజలతో మాట్లాడారు. వైద్య చికిత్సలు అందిస్తున్న డాక్టర్లు జనరల్ మెడిసిన్ స్వూర్యుడు, రవిరాం, మధుబాబు , ఆర్తో పవన్ , పిహెచ్ సి డాక్టర్ మురళి కృష్ణలతో మట్లాడి లక్ష్యం మేరకు ప్రజలకు ఆర్థిక భారం లేకుండా మంచి వైద్య చికిత్సలు అందించి అవసరమైన మందులను సూచించారు. డి ఎల్ డి ఓ లు సుశీలా దేవి, ఆదిశేషా రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి , స్థానిక సర్పంచ్ సీతమ్మ , పాకాల ఎం.పి.డి ఓ ప్రభాకర రావు, రెవెన్యూ అధికారులు, వైద్య సేవల కోసం టోకెన్లు గల ప్రజలు హాజరయ్యారు. 2. చంద్రగిరి మండలం, ఎం.కొంగరవారి పల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ : కొంగరవారి పల్లి సచివాలయ పరిధిలో 560 ఇళ్ళను సర్వే చేపట్టి 350 టో కెన్ల జరేచేసిన రికార్డులు పరిశీలించారు. వైద్య సేవలకు హాజరయిన వారు తక్కువ వున్నారని, అవగహన కల్పించాలని , ఆరోగ్య ప్రాధన్యతను వివరించాలని వాలింటిర్లకు , వైద్య అధికారులకు, సిబ్బందికి సూచించారు. వైద్యం అవసరమైతేనే టోకెన్లు అందిస్తారని వారు తప్పక క్యాంపుకు హాజరయ్యేలా చూడాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాయంత్రం వరకు సమయం ఉన్నందున వెంటనే టోకెన్ల పొందిన వారు హాజరయ్యేలా చూడాలని సూచించారు. వైద్య సేవలకోసం హాజరయిన ప్రజలతో మాట్లాడారు. డాక్టర్లు కుసుమ, ప్రియాంక , శివాజీ డాక్టర్లతో మాట్లాడి తప్పనిసరి అందిస్తున్న సేవలను యాప్ నందు నమోదు చేయాలని ప్రతి ఒక్కరికి మెడికల్ రికార్డు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. డి ఎల్ డి ఓ లు సుశీలా దేవి, ఆదిశేషా రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి , చంద్రగిరి ఎం.పి.డి ఓ రమేష్ బాబు , తహసిల్దార్ శిరీష , ఎం.పి.పి. హేమేంద్ర కుమార్ రెడ్డి , రెవెన్యూ అధికారులు, వైద్య సేవల కోసం టోకెన్లు గల ప్రజలు హాజరయ్యారు. 3. తిరుపతి అర్బన్, పోస్టల్ కాలని వార్డు సచివాలయం: సచివాలయ పరిధిలో రవీంద్ర రెడ్డి, ప్రభావతి,రోసిరాజు చంగమ్మ, సుబ్రహ్మణ్యం నాయుడు , శ్యామలమ్మ , అంబిక , శిరీష కుటుంబాల వారి వద్దకు వెళ్లి స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ , నగరపాల సంస్థ కమిషనర్ హరిత పలకరించి వైద్య సిబ్బంది , వాలింటర్లు మీ వద్దకు వచ్చి వైద్య సేవల అందిస్తున్నారా ? అని ఆరా తీసారు. వారిచ్చిన సమాదానానికి సంతృప్తి చెంది సచివాలయంలో ఏర్పాటు చేసిన క్యాంపును పరిశీలించి పలుసూచనలు చేసారు. వైద్య సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరి మెడికల్ రికార్డు బద్రంగా ఉంచాలని, సరైన సమయానికి వారికి వైద్య సేవలు, చికిత్సలు అందేలా చూడాలని సూచించారు. అక్కడే వైద్య సేవలు అందిస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్లు అంజన్ కుమార్ , తేజ , దివ్య , హరికృష్ణ , హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి, కార్పోరేషన్ అధికారులకు జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపుల నిర్వహణ పై పలు సూచనలు చేసారు. డి ఎల్ డి ఓ లు సుశీలా దేవి, ఆదిశేషా రెడ్డి, డి ఎం హెచ్ ఓ శ్రీహరి , సచివాలయ పరిధి ప్రజలు , ఎస్.ఆర్.కే. హైస్కూల్ విద్యార్థులు హాజరయ్యారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే కిలివేటి

విశాలాంధ్ర - నాయుడుపేట : ఇంటి వద్దకే మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం పట్టణంలోని ఎల్ ఏ సాగరం హెల్త్ క్లినిక్ లో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించాలన్న దృక్పథంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, మాజీ అండ్ డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఈదారత్నశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి,చదలవాడ కుమార్, షేక్ షబ్బీర్, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు అన్నమేడు చంద్రారెడ్డి, షేక్ రహంతుల్లా, పేర్నాటి రాహుల్,షేక్ జిలాని, సాదు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త ఆలోచనలు తీసుకురావడానికే జగనన్నే వినూత్న కార్యక్రమం
గృహ సారథులు,వాలంటీర్ల శిక్షణ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



విశాలాంధ్ర- సత్యవేడు:ప్రజల్లో సరికొత్త ఆలోచనలు తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ జగనన్నే ఎందుకు కావాలి అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు. గురువారం స్థానిక బేరిశెట్టి కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్కు జగనన్నే ఎందుకు కావాలనే కార్యక్రమంపై మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లు,గృహ సారథులకు శిక్షణా కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథులుగా నారాయణవనం జడ్పిటిసి సుమన్ కుమార్,ఎంపీపీ ప్రతిమ,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,సురుటపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నే ఎందుకు కావాలన్నది ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలన్నారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటలకు నాలుగేళ్లలో ప్రభుత్వ అమలు చేసిన పథకాలపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు.సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల మధ్య పార్టీ జెండాను ఎగురవేయాలి అన్నారు.రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి అక్కడే బస చేయాలన్నారు.మర్నాడు ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు 10 ఇండ్లను సందర్శించి జగనన్నే ముఖ్యమంత్రిగా మళ్లీ ఎందుకు రావాలన్న దానిపై ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు.బుక్లెట్లో సంతకం తీసుకోవాలన్నారు.గ్రామస్థాయిలో జరిగే కార్యక్రమాలకు గ్రామ వాలంటీర్లు,గృహ సారథులు,సర్పంచులు ఎంపీటీసీలు విధిగా హాజరు కావాలన్నారు.తదనంతరం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గారు రెండోసారి ఎన్నికైన సుశీల్ కుమార్ రెడ్డిని ఎమ్మెల్యే కోనేటి ఆదుమూలం పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఈసారి కూడా కోనేటి ఆదిమూలంకు టికెట్టు ఖాయమని,ఆ మేరకు పార్టీ శ్రేణులు ముక్తకంఠంతో ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీటీసీ సరవన,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,సర్పంచులు రవి రెడ్డి,శేఖర్,వైఎస్ఆర్సిపి నాయకులు పునీత్ కుమార్,గురుప్రసాద్,గురునాథం,పరంధాం,సన్నాసయ్య, రాబర్ట్, సుధాకర్ రాజు,వెంకటేశులు, ప్రభుత్వ ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి, శ్రీనివాసులు రెడ్డి,ఢిల్లీబాబుయాదవ్, పలువురు గ్రామ వాలంటీర్లు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కోలాట కళాకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలంలో పరిధిలో ఉన్న అన్నీ రకాల కళాకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు పంపిణీ చేసి కొండ పైన ప్రదర్శన కు అనుమతి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పుత్తూరు మండల గౌరవ అధ్యక్షులు డి మహేష్ డిమాండ్ చేశారు గురువారం పుత్తూరు మండలం లో మహిళా కోలాట బృందాల ఆధ్వర్యంలో తాసిల్దార్ అర్జీలు సమర్పించారు ఈ సందర్భంగా డి మహేష్ మాట్లాడుతూ దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయం గ్రామీణ జానపద కళలు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న జానపద కళలు మరుగున పడకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర వ్యాప్తంగా బతికిస్తు వారికి అండగా ఉంటూ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్నదని గుర్తు చేశారు. వై యస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వేలాది మంది కళాకారులకు 3000 వేల రూపాయల పెన్షన్ ఇప్పించడం జరిగిందని అన్నారు ఇంకను వేలాది మంది కళాకారులా గుర్తింపు కార్డులు పెన్షన్లు మంజూరు కోసం ఎదురు చూస్తున్న సమయంలో ప్రభుత్వం నూతన జీఓ తీసుకు రావడం హర్షించదగిన విషయం అన్నారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం లో మహిళా కోలాట బృందాల ప్రదర్శనకు అనుమతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు గ్రామీణ ప్రాంతాల్లో రెండు రెక్కల కష్టం తో జీవనం సాగిస్తున్న పేదలు తమ శ్రమ ను మరచి పోవడానికి కోలాటం చెక్క భజన కళలు ఎంతో దోహద పడుతాయని అన్నారు . పేదలకు అన్నీ రకాల సమస్యలపరిష్కారానికి ఎర్రజెండా అండగా ఉంటుందని కళాకారులకు భరోసా ఇచ్చారు అదే విధంగా కళాకారుల గుర్తింపు కార్డులు పంపిణీ కోసం దరఖాస్తు లు తీసుకునే ఆఖరు తేది అక్టోబర్ 6 అని చెప్పడం భావ్యం కాదని, తేదీని పొడిగించాలని డిమాండ్ చేశారు కోలాట బృందం లో ఉన్న వారందరూ మహిళలే కాబట్టి అన్నీ మహిళా సమస్యల్లో మీకు తోడుగా ఉంటామని అన్నారు కళాకారుల అందరూ కష్టజీవులే అని మీకు రావాల్సిన హక్కుల కోసం మీతో కలిసి పనిచేస్తామని అన్నారు. ఈ సమావేశం లో కళాకారులు ప్రభావతి ,నారాయణమ్మ, దేశమ్మ, సుబ్బమ్మ ,మురళి, గీత పాల్గొన్నారు.

చంద్రబాబుకు అండగా నిలుద్దాం: బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు అండగా ప్రతి ఒక్కరూ నిలవాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తొట్టంబేడు మండలం లింగమనాయుడు పల్లె పంచాయతీ పరిధిలో గురువారం 'బాబు కోసం మేము సైతం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. అదేవిధంగా చంద్రబాబు చేసిన అభివృద్ధిని గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమం యూనిట్ ఇంచార్జ్ ఘట్టమనేని శంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, పాల సొసైటీ మాజీ చైర్మన్ రావిళ్ళ మునిరాజానాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చంచయ్య నాయుడు, మాజీ ఆయకట్టు అధ్యక్షులు ఉన్నం గోవర్ధన్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శులు గుమ్మడిపూడి దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, లోకనాథం నాయుడు, సురేష్, ఓసూరయ్య, రమణయ్య, వెంకటసుబ్బానాయుడు, గంధం శ్రీనివాసులు, గాలి జగన్నాధం నాయుడు, గాలి దిలీప్ నాయుడు, సాలి రాజా, లెక్కల మురళి, ఎస్సీ సెల్ నాయకుడు సునీల్ కుమార్, చింతగింజల సునీల్ కుమార్, వజ్రం కిషోర్ గౌరిశంకర్, మునిరాజాయాదవ్, నాగరాజ పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే



విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలంలోని ఆర్.ఆర్ కళ్యాణమండపం లో జరిగిన కార్యక్రమం లో సత్యవేడు నియోజకవర్గం శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధిని వివరిస్తూ సచివాలయ కన్వీనర్స్, గృహసారదులు, వాలంటీర్స్, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి ఈ పరిపాలనలో వాలంటీర్లు, వ్యవస్థ సచివాలయం కన్వీనర్లు,గృహ సారథులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజల్లో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరడంమైనది. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు,సచివాలయ కన్వీనర్లు, వాలంటరీలు, గృహసారథులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా జగనన్న ఆరోగ్య సురక్ష
- బియ్యపు పవిత్రరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ముఖ్యమంత్రి జగనన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి "జగనన్న ఆరోగ్య సురక్ష" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారని బియ్యపు పవిత్రరెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని బాబుఅగ్రహారం పాఠశాల నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకముగా చేపట్టిన "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమమును మునిసిపల్ కమిషనరు ఎం.రమేష్ బాబు ఆధ్వర్యములో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి బియ్యపు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము ట్రస్టు బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, గుమ్మడి బాలక్రిష్ణ, గోరా, జయగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లలిత, ఏ.ఐ సాయి సింధు, స్టేట్ ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ హరిత, డాక్టర్ ఇ. మాధవ్, డాక్టర్ ఎస్. బాలు, డాక్టర్ రమ్య, డాక్టర్ కరుణభూమి రెడ్డి, డాక్టర్ ఎస్. జావిద్, దామోదరం, సచివాలయ సిబ్బంది, సూపర్‌వైజర్ ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసరు మధుసూదన, మునిసిపల్ సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

మూడు దశల్లో ముక్కంటి మాస్టర్ ప్లాన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ మాస్టర్ ప్లాన్ మూడు దశల్లో చేపట్టనున్నట్లు ద్రోణ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి శర్మ తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో గురువారం ముక్కంటి ఆలయ మాస్టర్ ప్లాన్ పనులపై సమీక్షించారు. ఈ సమీక్ష ద్రోణ కన్సల్టెన్సీ ప్రతినిధి శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ను మూడు దశల్లో అమలు చేసే విధంగా డిజైన్ రూపకల్పన చేస్తున్నట్టు శర్మ వివరించారు. మొదటి దశలో గాలిగోపురం నుంచి జల వినాయకుడు వరకు కింద పార్కింగ్ మొదట అంతస్తులు క్యూ కాంప్లెక్స్ ఉండేలా నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అలాగే జల వినాయకుడి నుంచి నాలుగో గేటు వరకు మండపం నిర్మాణం చేసి అందులో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు అనుకూలంగా ఏర్పాటు చేస్తారన్నారు. పై అంతస్తులు రూ.500, రూ.750, రూ.1500 రాహు కేతు పూజలు నిర్వహించుకునే విధంగా నిర్మాణాలు చేయనున్నట్లు వివరించారు. మొదటి దశ నిర్మాణ పనులకు దేవాదాయ శాఖ నుంచి అనుమతులు పొందేలా కృషి చేద్దామన్నారు. మొదటి దశ పనులు సంబంధించి డిజైన్ ఖరారు కావడంతో దీని అమలు చేయడానికి వారం రోజుల్లోనే ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సారథ్యంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను కలిసి తుది అనుమతులు పొందే విధంగా కృషి చేద్దామని ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చెప్పారు. ఈ సమావేశంలో ఈవో కేవీ సాగర్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం, డిప్యూటీ ఈవో జే వెంకటసుబ్బయ్య, డీఈ శ్రీనివాసులు, ఏఈవో ధనపాల్, ఏఈ కిషోర్ కుమార్, శోభరాణి పాల్గొన్నారు.

శివయ్య సేవలో సినీ కథానాయిక మెహరీన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం సినీ కథానాయిక మెహరీన్ దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

జాతరలో పాల్గొన్న ప్రముఖులు

విశాలాంధ్ర - వెంకటగిరి : వెంకటగిరి పట్టణంలో జరిగిన పోలేరమ్మ జాతరలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాగాను గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, కాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్సీలు మేరీగా మురళీధర్, బల్లి కళ్యాణ చక్రవర్తి వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. వీరికి వెంకటగిరి ఈవో శ్రీనివాసులు రెడ్డి మండపం వద్ద దీవెనలు అందజేశారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు



విశాలాంధ్ర - తిరుపతి : రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకునే విధంగా సభ్యులు చర్చించారు. జోనల్ రైల్వేస్ యూజర్స్ కన్సూటేటివ్ కమిటి సమావేశం సికింద్రాబాద్ రైల్వే హౌస్లో గురువారం జరిగింది. మెంబర్స్, ఎం.పి.లు, అధికారులు, జనరల్ మేనేజర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దాదాపు 25 మంది సభ్యులు. ఎం.పి.లు ప్రసంగించారు. రైల్వే ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించడం కోసం ఈ కమిటి సుధీర్ఘ చర్చ జరిపింది. అందులో డాక్టర్ పి.సి.రాయులు జడ్ఆర్‌యుసిసి మెంబర్, తిరుపతి యొక్క రైల్వే అభివృద్ధి గురించి తెలియజేశారు. తిరుచానూరు రైల్వేస్టేషన్ను త్వరగా ప్రయాణీకులకు వాడుకలోకి తీసుకురావడానికి కోసం రెండు రైల్వే లైన్లను అధనంగా పెంచుతూ త్వరగా ప్యాసింజర్ల కోసం ఓవర్ బ్రిడ్జి కట్టాలని అడిగారు. అలాగే తిరుచానూరు బదులుగా తిరుపతి ఈస్ట్‌గా పేరు మార్చాలని అడిగారు. తిరుపతి వెస్ట్ స్టేషన్‌ని డెవలప్ చేయవలసినదిగా కోరారు. చంద్రగిరి రైల్వే స్టేషన్ను ప్రయాణీకులకు శ్రీనివాస మంగాపురం పేరుతో వాడుకలోకి తీసుకురావాలని, తిరుపతి నుండి తిరువణ్ణామలై ఒక మోనో రైల్ నడపవలసినదిగా కోరారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతి నుంచి వందేభారత్ రైలును బెంగుళూరు / మైసూరుకు అతి త్వరలో రైలును నడపవలసినదిగా విన్నవించారు.